# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :03 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 16-02-2024 | పేజీలు:4 వెల: 2.00


## గిన్నిస్‌లో యాదాద్రి జిల్లా వాసి ఘనత

యాదాద్రి, పట్టుదలతో అనేక సాహస విన్యాసాలు చేస్తున్న గ్రామీణ వాసి ఏకంగా నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సొంతం చేసుకొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన పనికెర క్రాంతి(36) ఫిబ్రవరి 2 నుంచి 6 వరకు ఇటలీలోని మిలాన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రికార్డు సృష్టించారు. 8న న్యాయనిర్ణేతలు నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో విజయం సాధించినట్లు ప్రకటించి, ధ్రువపత్రాలను అందజేశారు. తిరుగుతున్న 35 టేబుల్ ఫ్యాన్లను 60 సెకన్లలో నాలుకతో ఆపడం గత రికార్డు కాగా క్రాంతి 57 ఫ్యాన్లు ఆపారు. గొంతులో కత్తులు దింపుకొని 1,696 కిలోల బరువును 5 మీటర్ల దూరం లాగడం ఇప్పటిదాకా ఉన్న రికార్డు కాగా క్రాంతి 1,944 కిలోల బరువును లాగి దానిని అధిగమించారు. 360 డిగ్రీల సెల్సియస్ వేడిలో మరుగుతున్న నూనెలో 12 చికెన్ ముక్కలను చేతితో బయటకు తీయడం ఇప్పటిదాకా ఉన్న రికార్డు. క్రాంతి అలా 17 చికెన్ ముక్కలను బయటకు తీశారు. ముక్కులో నాలుగు అంగుళాల మేకులు దించుకునే అంశంలో ఇప్పటిదాకా ఎలాంటి రికార్డూ లేదు.

## బంజరాలకు అండగా ఉంటాం: రేవంత్ రెడ్డి



హైదరాబాద్,బంజారా సోదరులతో సమావేశమంటే కాంగ్రెస్ కుటుంబసభ్యులను కలిసినంత ఆనందమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నగరంలోని బంజారా భవన్‌లో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ఆయన మాట్లాడుతూ 1976లో బంజారాలను ఎస్టీ జాబితాలో ఇందిరాగాంధీ చేర్చారన్నారు.రాష్ట్రంలోని అన్ని తండాల్లో పాఠశాలలు నిర్మించే బాధ్యతను మేం తీసుకుంటామని చెప్పారు. గ్రామ పంచాయతీలుగా మారిన అన్ని తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత మా ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు. విద్యుత్, తాగునీరు.. ఇలా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని బంజరాలను కోరారు.. నియోజకవర్గాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాల్లో అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. . చదువుకుంటేనే సమాజంలో గౌరవం ఉంటుందని చెప్పారు. . ఆ బాట పట్టి.. సంత్ సేవాలాల్ మార్గంలో నడవాలని కోరారు.మీ కోసం.. మీ అభ్యున్నతికి కష్టపడే ప్రభుత్వమిదని అంటూ . వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని బంజరాలకు పిలుపు ఇచ్చారు.

లంబాడీలను అన్ని విధాల ఆదుకుంటాం : మంత్రి కోమటిరెడ్డి

లంబాడీల అరుదైన సంస్కృతిని కాపాడుకోవడం మన అందరి భాద్యత, వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని.. సెలవు ప్రకటించాలని బంజారా సోదరులు అడగగానే.. కార్యక్రమాన్ని ఇవ్వాల అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. లంబాడా ఉద్యోగ సోదరులకు ప్రత్యేక సెలవు దినంగా ప్రకటించామని గుర్తు చేసారు.

## ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధం..

### బాండ్ల' వివరాలివ్వాల'ని ఎస్‌బీఐకి సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ: ఎలక్టోరల్ బాండ్ల(ఎలక్టోరల్ బాండ్స్)పై ఇవాళ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. సీజేఐ డీవై చంద్రచూడ్‌ని అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఆ తీర్పును ఇచ్చింది. కేంద్ర సర్కారు ప్రవేశపెట్టిన ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్‌కు చట్టబద్ధత ఉంటుందా లేదా అన్న పిటీషన్లపై కోర్టు తీర్పు వెలువరించింది. బ్లాక్ మనీ సమస్యను పరిష్కరించేందుకు పోల్ బ్యాండ్‌లు స్కీమ్ ఒక్కటే పరిష్కారం కాదు అని కోర్టు సూచించింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, బీఆర్ గవాయి, జేబీ పర్దీవాలా, మనోజ్ మిశ్రలు ఆ ధర్మాసనంలో ఉన్నారు.ఎన్నికల బాండ్లపై ఏకగ్రీవ తీర్పు ఇవ్వనున్నట్లు సీజేఐ వెల్లడించారు. ధర్మాసనంలోని సభ్యుల మధ్య రెండు అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. జస్టిస్ సంజీవ్ ఖన్నాతో పాటు తాను కూడా ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్టు సీజేఐ తెలిపారు. సరైన ఓటింగ్ ప్రక్రియను తెలుసుకునేందుకు రాజకీయ నిధుల గురించి సమాచారం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని సీజేఐ అన్నారు. ఆర్టికల్ 19(ఏ)(ఏ) ప్రకారం సమాచార హక్కును ఉల్లంఘించినట్లు అవుతుంది.ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్ రాజ్యాంగ వ్యతిరేకమని సీజేఐ చంద్రచూడ్ తెలిపారు. ఆర్పీఏ, ఐటీ చట్టంలో 29(1)సెక్షన్ సవరణ రాజ్యాంగ వ్యతిరేకం అవుతోంది. ఎలక్టోరల్ బాండ్లను జారీ చేసే బ్యాంకులు తక్షణమే బాండ్లను నిలిపివేయాలని కోర్టు తన తీర్పులో ప్రవేశపెట్టింది.



నిధులు అందుకున్న రాజకీయ పార్టీలు వివరాలు, ఎస్బీఐ బ్యాంకు వెల్లడించాలని కోర్టు కోరింది. మార్చి 6వ తేదీలోగా ఎన్నిక సంఘానికి ఆ వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతి బాండ్‌కు చెందిన వివరాలను ఎస్బీఐ వెల్లడించాలి.మార్చి 13వ తేదీ వరకు తమ అధికారిక వెబ్‌సైట్ ఎన్నికల సంఘం ఆ సమాచారాన్ని పోస్ట్ చేయాల్సి ఉంటుంది. ఒక వేళ ఎన్నికల బాండ్లను రాజకీయ పార్టీల ఖాతాలో జమా చేయకుంటే, వాటిని రిటర్న్ చేయాలని కోర్టు ఆదేశాలు ఇచ్చింది.

## కాంగ్రెస్ కు చిక్కిన నందికొండ మున్సిపాలిటీ...

నందికొండ :నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ చీలిక వర్గం, కాంగ్రెస్ కౌన్సిలర్లు మొత్తం తమ్మిది మంది ఓటేశారు. దీంతో మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ మంద రఘువీర్ (బిన్నీ) తమ పదవులను కోల్పోయారు. గురువారం మున్సిపల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.అనంతరం ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించిన ఆర్డీవో చెన్నయ్య ఆధ్వర్యంలో 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ప్రతిపాదించగా మిగతా ఎనిమిది మంది సభ్యులు ఆమోదించారు. మున్సిపాలిటీలోని 11 మంది సభ్యులు ఉండగా 9 మంది సభ్యులు ఏక తాటిపై ఉండడంతో చైర్‌పర్సన్‌కు పదవీ గండం తప్పలేదు.

హాజరైన తొమ్మిది మంది కౌన్సిలర్లు

%చైర్ పర్సన్‌కు వ్యతిరేకంగా నోటీసులు అందజేసిన తొమ్మిది మంది సభ్యులు గురువారం నేరుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, తిరుమలకొండ మోహన్ రావు, మంగత నాయక్, రమేష్, రమావత్ శిరీష మోహన్ నాయక్, ఆదాసు నాగరాణి విక్రమ్, నిమ్మల ఇందిరా, అన్నపూర్ణ, నంద్యాల శ్వేతారెడ్డి ఉదయం కౌన్సిల్ సమావేశ మందిరానికి చేరుకున్నారు.




కోరంకు సరిపడా హాజరు ఉండడంతో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఆర్డీవో మేరకు ఫొటో, వీడియో చిత్రీకరణతో తొమ్మిది మంది కౌన్సిలర్ల సంతకాలు సేకరించారు. అనంతరం చైర్‌పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డిపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా, వ్యతిరేకంగా ఓటింగ్ నిర్వహించారు. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా తొమ్మిదికి తొమ్మిది మంది కౌన్సిలర్లు చేతులు పైకి ఎత్తడంతో, అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ధ్రువీకరించారు. కొత్త చైర్ పర్సన్ ఎన్నికకు తేదీ ప్రకటిస్తామని తెలిపారు.

## పంటలకు మద్దతు ధర ఇస్తారా... బోనస్ ఇస్తారా..



హైదరాబాద్ :వేరుశనగ రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎంఎస్పీ ఇస్తారా లేదా బోనస్ ఇస్తారా అన్నదానిపై స్పష్టత ఇవ్వాలన్నారు. శాసనమండలిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ . వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఆ పంటకు కనీస మద్దతు ధర కల్పించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇవాళ కౌన్సిల్ లో ఈ అంశాన్ని కవిత ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీఎం సొంత జిల్లా అయిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న జడ్చర్ల, అచ్చంపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్లలో వేరశనగ రైతులు తీవ్ర ఆందోళన చేస్తున్నారని తెలిపారు.

ఆ పంటకు క్వింటాలుకు రూ.6377 కనీస మద్దతు ధర ఉండగా వ్యాపారస్తులు సిండికేట్ అయ్యి రూ. 5 వేలలోపు కొనుగోలు చేస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. రైతులను వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పంటలకు కనీస మద్ధతు ధర కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. వేరుశనగ పంటకే కాకుండా అన్ని పంటలకు కనీస మద్ధతు ధర కంటే తక్కువ ధర ఉంటే రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, కాబట్టి కనీస మద్ధతు ధర కల్పిస్తారా లేదా బోనస్ ఇస్తారా అన్న విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

రాజీవ్ విగ్రహం..పునరాలోచించండి..

సచివాలయ ఆవరణలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం పునరాలోచించాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ అంశాన్ని సభలో లేవనెత్తేందుకు శాసనమండలి చైర్మన్ అనుమతి కోరారు. సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించిందని అంటూ ఆ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరికాదన్నారు. రాజీవ్ గాంధీ దేశానికి ఆయన చేసిన సేవలకు మనకు ఎనలేని గౌరవం ఉందని, కానీ తెలంగాణకు తెలంగాణ తల్లి చాలా ముఖ్యమని పేర్కొన్నారు. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని ప్రభుత్వం గౌరవించాలని, ముందుగా అనుకున్నట్లు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## మహాలక్ష్మి దెబ్బకు మారుతున్న సిటీ బస్సుల సీటింగ్



హైదరాబాద్, ఫిబ్రవరి 15: మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఒకప్పుడు రోజుకు 11లక్షల మంది ప్రయాణిస్తే.. ఇప్పుడు 18-20లక్షల వరకూ పెరిగారు. ఉదయం, సాయంత్రం కార్యాలయాలు, కళాశాలల సమయంలో సిటీ బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. సోమ, బుధవారం మరింత రద్దీగా మారిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో బస్సు నిండా సీట్లుంటే ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉండడం లేదని ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ భావించింది. కొన్ని సీట్లు తొలగిస్తే మరింత మందికి చోటు దొరికే అవకాశం ఉంటుంది. బస్సు మధ్యలో ఉన్న ఆరు సీట్లు తొలగించి.. అదేస్థానంలో ఇరువైపులా మెట్రో రైలు మాదిరి సీటింగ్ వ్యవస్థ ఏర్పాటుచేస్తే మధ్యలో ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉంటుందని ఆర్టీసీ యోచించింది. ప్రయోగాత్మకంగా కొన్ని మార్గాల్లోని బస్సుల సీటింగ్ మార్చింది. ఇక్కట్లు తగ్గించేందుకు.. సిటీ బస్సుల్లో ప్రస్తుతం 44 సీట్లున్నాయి. 63 మంది ప్రయాణిస్తే 100శాతం ఆక్యుపెన్సీగా ఆర్టీసీ భావిస్తోంది. మహాలక్ష్మి అమలైనప్పటి నుంచి మహిళా ప్రయాణికులు రెండింతలయ్యారు. ఈ పరిస్థితుల్లో బస్సు ఎక్కడం, దిగడం గగనంగా మారుతోంది. కండక్టర్ టికెట్లు జారీ చేయడమూ ఇబ్బందిగా మారింది. ఏ ఒక్కరికి జీరో టిక్కెట్ జారీ చేయకపోయినా.. వారిపై చర్యలుంటున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారం సీటింగ్ వ్యవస్థను మార్చడమే అని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.

## అసెంబ్లీలో కాగ్ నివేదిక...సాగునీటి ప్రాజెక్ట్ లపై వేలకోట్లు వృధా ఖర్చు

హైదరాబాద్ :అసెంబ్లీ సమావేశాలలో కాగ్ నివేదికను ప్రవేశపెట్టారు.. సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ గడ్డంప్రసాద్ మాట్లాడుతూ సభ నడుస్తుండగా మీడియా పాయింట్లో ఎవరూ మాట్లాడకూడదని స్పష్టం చేశారు. బ్రేక్ టైంలో మాత్రమే మీడియా పాయింట్‌లో సభ్యులు మాట్లాడాలని స్పీకర్ ఆదేశించారు. అనంతరం ఉభయ సభల్లో కాగ్ నివేదికను ప్రవేశపెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాగ్ రిపోర్ట్‌ను సర్కార్ సభలో పెట్టింది.ప్రాణహిత ప్రాజెక్టులో ఎలాంటి పురోగతి లేదు దీనికోసం కేటాయించిన 878 కోట్లు నిష్ఫలంగా మారిపోయాయన్నారు. రీఇంజనీరింగ్ పేరుతో డబ్బులు వృధా చేశారన్నారు. ప్రాణహిత మీద..2022 మార్చి నాటికి..1727 కోట్లు కాగా.. కాళేశ్వరంపై 86,788 కోట్లు ఖర్చు.. కాళేశ్వరంపై అంతరాష్ట్ర సమస్యలు.. నిల్వ సామర్థ్యం.. సౌకర్యంపై సరైన అధ్యయనం చేయలేదన్నారు. అస్తవ్యస్తంగా.. పనులు ప్రారంభించారని తెలిపారు. మహారాష్ట్ర లో ముంపు సమస్యను కాగ్ ఎత్తిచూపించింది. ప్రాజెక్టు వ్యయం 122 శాతం పెరిగింది కానీ.. ఆయకట్టు 52 శాతం మాత్రమే పెరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వడ్డీతో సహా 1,47,427 కోట్లకు పెరిగిందన్నారు. ప్రాణహిత ప్రాజెక్టు డీపీఆర్ లేదన్నారు. ప్రాజెక్టు పనుల్లో మార్పుల కారణంగా కొన్ని పనులు నిరార్థకం అయ్యాయి.. ఫలితంగా 767 కోట్లు నష్టం జరిగిందన్నారు. కాళేశ్వరం డీపీఆర్ తయారు చేసిన వ్యాప్కోస్ పని తీరులో లోపాలు ఉన్నాయన్నారు. రి ఇంజనీరింగ్ పనులు కూడా అదే సంస్థకు అప్పగించారని తెలిపారు. 2018లో కాళేశ్వరం డీపీఆర్ ని కేంద్ర జలసంఘం ఆమోదించక ముందే 17 పనులు.. 25049 కోట్లకు అప్పగించారన్నారు.డీపీఆర్ తరువాత కూడా ప్రాజెక్టు పనుల్లో మార్పులు చేశారని తెలిపారు. తొలుత 2టీఎంసీ ఎత్తిపోతలు ప్రతిపాదించి.. అవసరం లేకున్న 3టీఎంసీలకు ప్రతిపాదన పెంచారని తెలిపారు. దీంతో 28.151 కోట్ల అదనపు వ్యయం. అంచనాలు పాత ధరలతో తయారు చేసి.. పెరిగిన ధరలు మోతాన్ని చేర్చకుండ.. డీపీఆర్ లో ప్రాజెక్టు విలువ తక్కువ చేసి చూపెట్టారన్నారు. ఆ తరవాత మార్పులతో ప్రాజెక్టు విలువ 63,352 కోట్ల నుండి 1లక్ష 2,267 కోట్లకు పెరిగిందన్నారు. భూసేకరణ పునరావాసం మిగిలి ఉందన్నారు. కేంద్ర జలసాంగ్ కి ఇచ్చిన రిపోర్టులో 81,911 కోట్లు ఉ




ందని తెలిపారు. 1,47,427 కోట్లకీ మించిపోయే అవకాశం ఉందన్నారు. కాళేశ్వరంపై ఒక్కో ఎకరాకు అయ్యే మూలధనం వ్యయం 6 లక్షల 42 వేళకు తేలింది. ప్రాజెక్టుతో వచ్చే లాభాలు ఎక్జువ చూపి.. వార్షిక వ్యయం తక్కువ చూపారన్నారు. ఒక్క టీఎంసీ తో 17,668 ఎకరాల ఆయకట్టు వస్తుందని అంచనా వేశారు. ఇతర ప్రాజెక్టులతో పోల్చితే 10వేల ఏకరాలకే సరిపోదన్నారు.కాళేశ్వరం నిర్వహణకు 10వేల కోట్లు పడుతోందని, కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం అంచనాకి మొత్తానికి అనుమతి ఇవ్వలేదన్నారు. ఒక్కో పనికి అనుమతి ఇస్తూ పోయిందని, కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పోరేషన్ పేరుతో అప్పులు తెచ్చిందన్నారు. 87,449 కోట్ల రుణాలు తెచ్చింది ప్రభుత్వం అని తెలిపారు. బడ్జెట్ నుండి వచ్చింది కేవలం 27శాతం మాత్రమే కేటాయింపు.. ఖర్చు ఉందన్నారు. కాళేశ్వరంపై ఆదాయం లేదు కాబట్టి రుణాలు చెల్లింపు కష్టం అని కాగ్ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో బడ్జెట్ పై భారం పడుతుందన్నారు. 2020..21 లోనే రుణాల చెల్లింపు ప్రారంభం కావాల్సి ఉందన్నారు. కానీ 9 అగ్రిమెంట్ లను వాయిదా వేయాలని కోరిందన్నారు. దీంతో వడ్డీల భారం 8,182 కోట్ల అదనపు వడ్డీ భారం పడిందన్నారు. కాళేశ్వరం కోసం తెచ్చిన రుణాలను.. 1,690 కోట్లు మళ్లించారని తెలిపారు. అందనంగా 587 కోట్లు వడ్డీ పడిందన్నారు. ప్రతి ఏటా.. 14 462 కోట్లు రుణాల చెల్లింపు.. వడ్డీకి కేటాయించాల్సి ఉందని, కాళేశ్వరం పనుల్లో 56 పనుల్లో 13 పూర్తి అయ్యాయన్నారు.

## జగన్ ఇసుక దోపిడిపై విచారణ.. దగ్గుబాటి పురంధేశ్వరి ..

అమరావతి,రాష్ట్ర ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, . అన్ని రంగాల్లో దోపిడీ జరుగుతోందని ధ్వజమెత్తారు బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి.. .. ఇసుక దోపిడీ పై జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ స్పందించిందని , దీనిపై.. ప్రస్తుతం విచారణ జరుగుతోందన్నారు. నెల్లూరులో గురువారం నాడు ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎంతో అసహనంతో ఉన్నారని తెలిపారు.కేంద్ర గ్రామీణాభివృద్ధి నిధులను రాష్ట్రం పక్కదారి పట్టించింది అని ఆరోపించారు .. ఈ విషయాన్ని కేంద్రం ప్రభుత్వ కమిటీ పరిశీలించి నివేదిక ఇచ్చిందని అంటూ నిధుల వినియోగంపై యూటిలిజెషన్ సర్టిఫికెట్ అడిగారని తెలిపారు. మరోవైపు, తిరుపతి ఉప ఎన్నికల్లో వై.సి.పి. నేతలు 35 వేల దొంగ ఓట్లను చేర్పించారని.. దీనిపై విచారణ చేసి బాధ్యుల పై చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందన్నారు.. ఎలాంటి అవకతవకలు జరగలేదని రెవెన్యూ.. పోలీస్ అధికారులు నివేదిక ఇచ్చారు.. దీనిపై కూడా విచారణ జరుగుతోందన్నారు.రాష్ట్రంలో లిక్కర్ మాఫియా పేట్రేగిపోతోంది అని ఆవేదన వ్యక్తం చేశారు పురంధేశ్వరి.. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం వేసిన రహదారులు బాగున్నాయని,. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రహదారులను పట్టించుకోవడం లేదన్నారు. సొంత ఇళ్లు ఇస్తామని చెప్పి ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు పురంధేశ్వరి.. అందుకే పట్టాను కూడా లబ్ధిదారులు చించేస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతుల బీమా ని ప్రభుత్వం చెల్లించలేదని



చెప్పారు.. అందుకే రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. .. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా లోపించాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు పెరిగాయని,. డ్రైవర్ ను చంపి శవాన్ని డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబును ముఖ్యమంత్రి పక్కన పెట్టుకుని సమావేశాలు నిర్వహిస్తున్నారని విరుచుకుపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో గట్టి నిర్ణయాలు తీసుకుంటోందని.. అందుకే 370 ఆర్టికల్ రద్దు.. రామాలయం నిర్మాణానికి మార్గం సుగమం చేసిందన్నారు. ప్రత్యేక హోదా బదులు ప్యాకేజికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించారు.. ప్యాకేజి బాగుందని కూడా చెప్పారన్నారు. అందుకే అప్పుడు వెంకయ్య నాయుడుకు కూడా సన్మానం చేశారని గుర్తుచేశారు పురంధేశ్వరి.

## సంపాదకీయం

**శుక్రవారం 16-02-2024**

# తెలుగు భాషాభివృద్ధికి ఓయూ సహాయపడుతుంది

తెలుగు మన మాతృ భాష. ఉభయ తెలుగు ప్రసారాల్లోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన జరుగుతోంది. కొన్ని కేంద్ర విద్యాలయాలు, ప్రైవేట్ పాఠశాలల్లోని తెలుగు విద్యార్థులు పదో తరగతి పూర్తి చేసుకుంటున్నారు. పదో తరగతి వరకు తెలుగు తప్పనిసరి చేస్తూ ఇరు ఉత్తర్వులు జారీ చేశాయి. కానీ, అది అమలుకు నోచుకోవడం లేదు. మృత భాషల జాబితాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల మాతృభాష చేరబోతున్నట్టు ఐరాస హెచ్చరించిందంటేనే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పొరుగు మాట్లు, ఇతర దేశాల ప్రజలకు తమతృభాషపై ఎక్కువ అభిమానం ఉంటుంది. వారు ప్రతి ఒక్కరితో మాతృభాషలోనే ఉంటారు. కానీ, మన దగ్గర అందుకు భిన్నమైన పరిస్థితి ఉన్నది. 'ఇద్దరు తెలుగువారు కలిస్తే తెలుగు తప్ప అన్ని భాషలు మాట్లాడుతారు' అనే అపవాదు ఉన్నది. రష్యా, చైనా, జపాన్ తదితర దేశాలతో పాటు పొరుగు వరుసలైన కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలలో మాతృభాషను నేర్చుకున్నవారికే ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం ఉంటుంది. తెలుగు భాష కళతప్పుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగు భాషాభివృద్ధికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నడుస్తోంది. ఏండ్లుగా ఆ దిశగా ఓయూ కృషి చేస్తోంది. అందులో భాగంగానే తెలుగు సాహిత్య మహాసభ– 2024 పేరుతో ఈ నెల 15, 16, 17 తేదీల్లో మూడు రోజుల పాటు సదస్సులు నిర్వహిస్తారు. ప్రపంచంలో ఉన్న తెలుగు శాఖాధ్యక్షులు, ఆచార్యులు, ఉపన్యాసకులు, కళాశాలల్లోని బోధనా ఉపన్యాసకులు, పాఠశాలల్లోని తెలుగు పండితులు, తెలుగు సాహిత్యాభివృద్ధికి కృషి చేస్తున్న కవులు, కళాకారులు ఇందులో పాల్గొంటున్నారు. చర్చలు, సమావేశాలు, పత్ర సమర్పణలు, కవి సమ్మేళనాలు నిర్వహించి తెలుగు భాషకు, తెలుగు పరిశోధనకు ఒక చక్కని దశను నిర్మించనున్నారు. ఘన చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రారంభమై వందేండ్లు జరిగిన సందర్భంగా జరిగిన తెలుగు సాహిత్య మహాసభలకు ఎంతో ప్రాధాన్యమున్నది. పరిశోధన రంగంలో ఓయూ తెలుగు శాఖ అద్భుతంగా రాణిస్తోంది. ఓయూ ఆచార్యులు పరిశోధన రంగంలో ప్రతిభను చూపుతూ దేశం, విదేశాల్లో పేరు, ప్రఖ్యాతులు సంపాదిస్తున్నారు. తెలుగు భాషాభివృద్ధి కోసం కృషి చేస్తున్న వ్యక్తులు, వ్యవస్థలు, సంస్థలు, సంఘాలు, విశ్వవిద్యాలయాలను ఒకే వేదిక మీదకు తీసుకురావడమే తెలుగు సాహిత్య మహాసభల ప్రధాన ఉద్దేశం. తెలుగు పరిశోధనకు ఒక దశను నిర్దేశించాలన్నదే మహాసభ లక్ష్యం. మనదేశంలోని 25 విశ్వవిద్యాలయాలకు చెందిన సుమారు 150 మంది తెలుగు శాఖ అధ్యక్షులు, ప్రొఫెసర్లు తెలుగు సాహిత్యంలోని కవిత, కథ, గేయం, పాట, పరిశోధన, విమర్శ, నవల, జానపద సాహిత్యం మొదలైన అనేక విషయాల పత్ర సమర్పణ చేస్తారు. ఆర్ట్స్ కళాశాల వేదికగా జరిగే ఈ మహాసభలకు తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ సి.కాశీం కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రొఫెసర్లు ఎన్.గోపి, ఆర్.లింబాద్రి, డి.రవీందర్, తంగెడ కిషన్‌రావు నిర్వహిస్తున్నారు. తెలుగు భాషలో చదివితే ఉద్యోగాలు రావనే భ్రమ ప్రజల్లో ఉన్నది. ఆ భ్రమ నుంచి ప్రజలు బయటికి రావాల్సిన అవసరం ఉన్నది. ఆంగ్ల భాషపై అభిమానం ఉంటే తప్పు లేదు. కానీ, మాతృభాషపై మమకారం పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. తెలుగు భాషపై పట్టున్న వారు మీడియాలో రాణిస్తున్నారు. ఆకర్షణీయమైన వేతనాలు పొందుతున్నారు. తెలుగు మాధ్యమంలో చదివిన వారికి పోటీ పరీక్షల్లో గ్రేస్ మార్కులు కలపాలి. పేదలు లక్షలు పెట్టి ఆంగ్ల మాధ్యమంలో చదవలేరు, కాబట్టి వారికి జీవనోపాధి కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ఆ దిశగా ప్రయత్నాలు కోరుతూ 'జీవనోపాధి భాష– తెలుగు' అనే అంశంపై విజ్ఞాపన పత్రాలను ప్రభుత్వానికి సమర్పించాలి. అదే సమయంలో తెలుగు భాషాభివృద్ధికి ప్రత్యక్షంగా కృషి చేస్తున్న భాషోపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల్లో పని చేస్తున్న భాషోపాధ్యాయులకు పదోన్నతులు లభించడం లేదు. తెలుగు భాషోపాధ్యాయులుగా ఉద్యోగంలో చేరి భాషోపాధ్యాయులుగానే చాలామంది పదవీ విరమణ చేయాల్సి వస్తోంది. ఇతర ఏ శాఖలోనూ ఈ పరిస్థితి లేదు. నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు విద్యా శాఖను ఏ మంత్రికీ కేటాయించలేదు. ఉపాధ్యాయ సంఘాలు, ప్రతినిధులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులతో త్వరలో సమావేశమై సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో ఆయనతో సమావేశం కోసం ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారు. మార్చి నుంచి పదవీ విరమణలు ప్రారంభమవుతాయి. కాబట్టి సీనియర్ ఉపాధ్యాయులకు నష్టం కలగకుండా త్వరగా పదోన్నతులు కల్పించాలి. ఈ మేరకు ఓయూ తెలుగు సాహిత్య మహాసభ కూడా తీర్మానం చేయాలి. తెలుగు భాష కోసం నిరంతరం కృషి చేస్తున్న భాషోపాధ్యాయులకు తెలుగు సాహిత్య మహాసభ కూడా తోడ్పాటు అందిస్తుందని ఆశిస్తున్నాం.

# దారిద్ర్యంలో ఆదివాసీలు



హైదరాబాద్,పేదరికంలో ఆదివాసీలు'జల్, జంగిల్, జమీన్ హమారా' ఇది ఆదివాసీల ఆత్మగౌరవ నినాదం. కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశా బ్దాలు గడుస్తున్నా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా వారి బతుకుల్లో వెలుగు కనప డటం లేదు. విద్యా, వైద్య, ఉపాధి ఊసే లేదు. రెండు రోజు ల కిందట ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్‌లో జరిగిన నా గోబా దర్బార్‌కు వెల్లువలా వచ్చి పడిన వినతులే దీనికి సజీ వ సాక్ష్యాలు. ఏండ్లుగా ఇలాంటి దర్బారులు ఎన్ని జరిగినా తమ సమస్యలు పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిది తెగలకు చెందిన నాయకులు మంత్రి సీతక్క ముందు తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. ఒక్క ఆదిలాబాద్‌లోనే కాదు రాష్ట్రంలోనే కాదు, దేశ వ్యాప్తంగా ఆదివాసీల దుస్థితి ఇది. అడవి బిడ్డల ప్రధాన సమస్య భూమి. వారు సాగు చేసే భూమికి హక్కు పత్రాలు కావాలి. 2006లో యూపీఏ 1 ప్రభుత్వ హయాంలో వామపక్షాల డిమాండ్లలో భాగంగా హక్కుల గురించి చట్టం వచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పైసా ఖర్చు పెట్టకుండా అమలు చేయగలిగిన చట్టం ఇది. భూమి కోసం ఎక్కడో వెతకాల్సిన పని లేదు. ఎవరి దగ్గరో కొన ల్సిన అవసరం అంతకన్నా లేదు. ఇప్పటికే వారు సాగు చేసుకుంటున్న భూమిపై వారికి హక్కు కల్పించడం మాత్ర మే ప్రభుత్వం చేయవలసి ఉంది. అయినా ఇది ఎక్కడా అమలు చేయడం లేదు. అడవులకు దోచి పెట్టడం కోసం జరుగుతున్న కుట్రలో భాగమే ఇది. మోడీ అయితే ఆయా రాష్ట్రాల్లో తన అనుంగు మిత్రులకు అటవి భూమిని అప్పనంగా పంచిపెడుతున్నాడు. దీనికి ఎలాంటి అడ్డం కులూ రాకుండా చట్టంలో అవసరమైన మార్పుచేర్పులు చేసుకున్నాడు. దీని వల్ల దేశ వ్యాప్తంగా లక్షలాది మంది ఆదివాసీలు అమ్మలాంటి అడవికి దూరమైపోతున్నారు. ఇక ఏజెన్సీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జి.ఓ నెంబర్ 3 తీసుకొచ్చారు. కానీ బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అది కోర్టుమెట్లెక్కి కూర్చుంది. అయితే పార్లమెంట్‌లో ఆర్డినెన్స్ తీసుకొచ్చి చిటికెలో దీన్ని అమలు చేయడం సత్తా కేంద్ర ప్రభుత్వానికి ఉంది. తన వద్ద అంతటి భారీ మెజారిటీ ఉన్నా మోడీ ప్రభుత్వం ఆ ప్రయత్నం చేయ డం లేదు. అంటే ఆదివాసీలంటే ఎంతటి చిన్న చూపుందో, కాంగ్రెస్‌పై ఎంతటి మోజుందో తెలిసిపోతుంది. ఏది ఏమైనా నోరు లేని ఆదివాసీల అమాయకత్వాన్ని అడ్డు పెట్టుకొని కేంద్రం వారి హక్కులన్నీ కాలరాస్తున్నది. పచ్చని అడవులన్నీ మింగేస్తుంది. నిబంధనలకు పంచిపెడుతూ గిరిపుత్రుల కడుపు కొడుతోంది. ఇప్పుడు రాష్ట్రం తరపున రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దీని అమలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ నమ్మకంతోనే ఆదివాసీలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారనేది గుర్తు పెట్టుకోవాలి. ఇక రాష్ట్రాన్ని మొన్నటివరకు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారమంటూ ఆదివాసీలకు తీవ్ర నష్టం చేసింది. అలాగే వారి జీవనాధారమైన హక్కు పత్రాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రాష్ట్ర వ్యాప్తంగా పద మూడు లక్షల మందికి హక్కు పత్రాలు ఇవ్వాల్సి ఉండగా, నాలుగున్నర లక్షల మందికే ఇచ్చి చేతులు దులుపుకుంది. దానికి మూల్యం కూడా భారీగానే చెల్లించింది. ఇప్పటి వరకు గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్నో దర్బార్లు జరుగుతూనే ఉన్నాయి. మనమూ చూస్తూనే ఉన్నాం. కానీ ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోలేదు. వినతులు అందినంత మాత్రాన సమస్యలకు పరిష్కారం దొరకుతుందనుకుంటే అది కేవలం మన భ్రమే. వారు సాగు చేసుకుంటున్న భూమి వారికే దక్కాలి. 'జల్, జంగిల్, జమీన్ హహారా' అనే వారి ఆత్మగౌరవ నినాదాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. అడవిపై కన్నేసిన మోడీ ప్రభుత్వ పెత్తనాన్ని అణగదొక్కాలి. అడవి నుండి అన్యాయంగా తరిమేయబడుతున్న ఆదివాసీ బిడ్డలను అక్కున చేర్చుకోవాలి. అడవి వారిదే అనే నమ్మకాన్ని కల్పించాలి. గిరిజనుల సమగ్రాభి వృద్ధిపై దృష్టి పెట్టాలి. ఈ బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానిదే. తెలంగాణ గడ్డ ఆదివాసీ పోరాటాల గడ్డ. ఆధిపత్య నికి వ్యతిరేకంగా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య వాదు లతో పోరాడి ప్రాణాలర్పించిన రాంజీగోండు పుట్టిన నేల ఇది. తెలంగాణ ఆదివాసీల ఆత్మ గౌరవ పతాక, సాయుధ తెలంగాణ పోరాట యోధులు కొమరం భీం, సోయం గంగులు వార సులు వీరంతా. ఈ పోరాట చరిత్రను పాల కులు గుర్తు పెట్టుకోవాలి. ఇన్నేండ్లు అభివృద్ధికి నోచు కోని ఆదివాసీలు ప్రస్తుత రేవంత్ ప్రభు త్వంపై గంపెడంత ఆశపెట్టుకున్నారు. దీన్ని నిలబెట్టుకో వల్సిన బాధ్యత కాంగ్రెస్‌దే. అలాగే తన ఎన్నికల ప్రచారాన్ని ఆదివాసీ ప్రాంతమైన ఇంద్రవెల్లి నుండి ప్రారంభించి ముఖ్యమంత్రమైన దానిని ఆయన ఎన్నటికీ మర్చిపోరాదు. గిరిపుత్రుల పట్ల అనుసరిస్తున్న వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా తన గళాన్ని ఎక్కుపెట్టాలి. అలాగే తన ఎన్నికల మ్యానిఫెస్టోలో 'మేం అధికారంలోకి వస్తే అందరికీ హక్కు పత్రాలు అందిస్తాం' అని హామీ ఇచ్చారు. కాబట్టి పార్లమెంటు ఎన్నికల లోపు దీనికోసం ఓ రోడ్ మ్యాప్ తయారు చేసి లబ్దిదారులను గుర్తిస్తే అప్పుడు గిరిపుత్రుల విశ్వాసాన్ని పొందగలరు.

# మజ్లిస్ దోస్తీ కాంగ్రెస్ తోనే!



హైదరాబాద్,ఆల్‌ఇండియా మజ్లిస్–ఇ–ఇత్తేహదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) అలియాస్ మజ్లిస్.. హైదరాబాద్ పాత బస్తీలో తిరుగులేని ఆధిపత్యం ఉన్న ఈ పార్టీ రాజకీయాల గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. బీజేపీ వ్యతిరేకతే ఈ పార్టీ విధానం అని చెప్పవచ్చు. అయితే ఆ ముసుగులో బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకు జాతీయ స్థాయిలో విస్తరణ పేరుతో ముస్లిం జనాభా అధికంగా ఉండే నియోజకవర్గాల్లో అభ్యర్థులను పోటీకి నిలబెడుతోంది. అయితే మొత్తంగా ఈ పార్టీ పాత బస్తీలో తన పట్టును నిలుపుకోవడానికే అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఆ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ తెలంగాణలో ఒవైసీ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులూ ఆ పార్టీకే మద్దతుగా నిలిచారు. బీఆర్ఎస్ లేకుండా అధినేత కూడా అప్పట్లో ఎలాంటి దాపరికం మజ్లిస్, బీఆర్ఎస్ లు మిత్రులు అని కూడా చెప్పారు. కానీ మజ్లిస్ లక్ష్యం వేరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచీ కూడా మజ్లిస్ అధికారంలో ఉన్న పార్టీతోనే దోస్తానా చేసింది. ఉమ్మడి రాష్ట్ర విభజన తరువాత తెలంగాణలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ (బీఆర్ఎస్) తో మజ్లిస్ పార్టీ దోస్తీ కొనసాగుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం కూడా ఒవైసీ ఆయనతో భాయీ భాయీ బంధం నెరిపారు. మజ్లిస్ పార్టీ ఏం చేసినా పాతబస్తీలో తన పట్టు నిలుపుకోవడమే లక్ష్యంగా చేస్తుందని పరిశీలకుల విశ్లేషణ. అవును కాంగ్రెస్ రాష్ట్ర పగ్గాలు రేవంత్ చేపట్టిన తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ జోరు స్పీడుకుంది. అధికారం కారు నుంచి హస్తానికి ట్రాన్స్ ఫర్ అవుతుందన్న విశ్లేషణలూ వెల్లువెత్తాయి. దీంతో మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ బీఆర్ఎస్ కు దూరం జరిగే ప్రయత్నాలు ప్రారంభించారని అప్పట్లోనే రాజకీయవర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఆ ప్రచారం వాస్తవమేనని ఇప్పుడు నిస్సందేహంగా తేలిపోయింది. ఔను రేవంత్ సర్కార్ మేడిగడ్డ సందర్శనకు ఇచ్చిన పిలుపునకు మజ్లిస్ స్పందించారు. మేడిగడ్డ సందర్శనకు కాంగ్రెస్ తో పాటు మజ్లిస్ ఎమ్మెల్యేలు సైతం వెళ్లారు. అయితే రేవంత్ సర్కార్ మేడిగడ్డ సందర్శనకు రావాల్సిందిగా కోరినా బీఆర్ఎస్, బీజేపీలు స్పందించలేదు. ఈ రాష్ట్రంలో ఎవరెవరు ఇప్పుడు మిత్రులు, ఎవరెవరు ఇప్పుడు మిత్రులు కాదు అన్నది విస్పష్టంగా తేలిపోయిందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. తొలి నుంచీ అంటే ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచీ కూడా బీఆర్ఎస్ బీజేపీకి బీ టీమ్ అన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. మద్యం కుంభకోణం కేసు విషయంలో కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుమార్తె, బీఆర్ఎస్ కల్వకుంట్ల కవితకు లభించిన, ఇప్పటికీ లభిస్తున్న వెసులు బాట్లను ఇందుకు ఉదాహరణగా ఎమ్మెల్సీ చెప్పుకోడానికి కాంగ్రెస్ ఎప్పటి నుంచో ఆరోపిస్తున్నది. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ అవినీతికి బ్రాండ్ అన్న ఆరోపణలను సైతం ఎప్పటి నుంచో కాంగ్రెస్ చేస్తోంది. అయితే బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం ఈ విషయంలో మజ్లిస్ జోక్యం చే సుకోలేదు. కాళేశ్వరం అవినీతిపై కానీ, మేడిగడ్డ కుంగుబాటుపై కానీ మజ్లిస్ బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా స్పందించలేదు. కానీ ఎప్పుడైతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందో ఆ వెంటనే మజ్లిస్ ఆ పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి మేడిగడ్డ సందర్శనకు వెళ్లింది. దీంతోనే మజ్లిస్ ఇప్పుడు ఎవరికి మిత్రపక్షంగా ఉందో తేటతెల్లమైపోయింది. అసలు రేవంత్ సర్కార్ మేడిగడ్డ సందర్శన కార్యక్రమం పెట్టుకున్నదే బీఆర్ఎస్ కు, కేసీఆర్ కు వ్యతిరేకంగా . అలాంటి మేడిగడ్డ సందర్శనకు మజ్లిస్ వెళ్లడం అంటే తాము కాంగ్రెస్ వైపు ఉన్నామని మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ కుండబద్దలు కొట్టేసినట్లే. అయితే మజ్లిస్ బీఆర్ఎస్ కు జరగడం ఏమీ ఆశ్చర్యకర పరిణామం కాదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. నిజానికి మజ్లిస్ మిత్రపక్షం గా కనిపించింది మేడిగడ్డ సందర్శనకు హాజరైన కాంగ్రెస్ కావడంతో తేలిపోయినా.. వాస్తవానికి మజ్లిస్ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే పార్టీకే మిత్రపక్షంగా ఉంటుందని, అలాగే అధికారంలో ఉన్న కాంగ్రెస్ కూడా తన రాజకీయ అవసరాల కోసమే మజ్లిస్ ను చేరదని అంటున్నారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే.. పాత బస్తీలో తన పట్టు నిలుపుకోవాలంటే మజ్లిస్ కు రాష్ట్రంలో అధికార పార్టీ అండ అవసరం. అలాగే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలంటే.. జంపింగుల భయం లేకుండా ధీమాగా పాలన సాగాలంటే.. మజ్లిస్ వారికి మద్దతుగా నిలవడం కావాలి. అందుకే పరస్పర ప్రయోజనాల పరిరక్షణలో భాగమే మజ్లిస్, కాంగ్రెస్ దోస్తానా అని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# పీచు మిఠాయిపై నిషేధం

పుదుచ్చేరి, : పీచు మిఠాయిని ఇంగ్లిష్‌లో కాటన్ క్యాండీ అని పిలుస్తారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ దీన్ని ఇష్టంగా తింటారు. అయితే కాటన్ క్యాండీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుందని తాజా అధ్యయనాల్లో వెలుగులోకి వచ్చింది. తాజాగా పుదుచ్చేరి ప్రభుత్వం దీనిపై నిషేధం విధించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. అసలింతకీ పీచు మిఠాయి తింటే కలిగే అనర్థాలు ఏమిటీ? ఓ రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ఏకంగా బ్యాన్ చేసిందంటే అసలేం జరిగి ఉంటుంది? ఆ విషయాలు మీ కోసం.. కాటన్ క్యాండీని వివిధ ప్రాంతాల్లో పలు రకాల పేర్లతో పిలుస్తుంటారు. దీనికి ఫెయిరీ ఫ్లాస్', 'బుద్ధి కే బాల్' అనే పేర్లు కూడా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో దీన్ని పీచు మిఠాయి అంటారు. కాటన్ క్యాండీ అనేది ఒకరకమైన చక్కెరతో తయారు చేస్తారు. ఇది షుగర్ సిరప్ నుండి తయారవుతుంది. మిషన్‌లో ఒక చిన్న రంధ్రం ద్వారా పోగులు పోగులుగా బయటకు వస్తుంది. వీటిని ఒక కర్రపై సేకరించి వివిధ ఆకృతుల్లో కాటన్ క్యాండీ అందిస్తారు. వివిధ రంగులలో తయారు చేసే ఈ పీచు మిఠాయి దూది పింజలా, రుచికి తియ్యగా ఉంటుంది. అయితే కొందరు వ్యాపారులు లాభాలకు ఆశపడి కాటన్ క్యాండీని అత్యంత విషపూరిత రసాయనాలతో తయారు చేస్తున్నారు. పుదుచ్చేరిలో అనేక దుకాణాలు 'రోడమైన్ బి' అనే విషపూరితమైన రసాయనాలతో ఈ మిఠాయిని తయారు చేస్తున్నాయి. ఫుడ్ సేఫ్టీ అధికారులు కాటన్ క్యాండీ శాంపిల్స్‌లో రోడమైన్–బి అనే విష పదార్థం ఉన్నట్లు గుర్తించారు. దీంతో వీటిని విక్రయించే దుకాణాలను తనిఖీ చేయాలని పుదుచ్చేరి అధికారులను ఇటీవల పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆదేశించారు. ఈ క్రమంలో కొన్ని షాపులకు సీల్ వేశారు. కాటన్ క్యాండీ నమూనాల్లో విషపూరితమైన పదార్థాలు కనిపించిన షాపులన్నింటినీ సీజ్ చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ప్రకారం..అనేది రసాయన సమ్మేళనం. దీనిని వివిధ రంగుల్లో వినియోగిస్తారు. దీనిని ఆహారం ద్వారా తీసుకుంటే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. కాలేయం కూడా దెబ్బతింటుంది. దీని అధిక వినియోగం విషంతో సమానం. అలాగే అధిక చక్కెర కంటెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది.

# మా భూభాగం నుంచి ఐరాస ఏజెన్సీలు తొలగించండి

గాజా,గాజాలో పాలస్తీనా యుద్ధబాధితుల పునరావాసం, సాయం కోసం పనిచేస్తున్న ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ 'యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ'పై ఇజ్రాయెల్ చర్యలు చేపట్టింది. తమ భూభాగంలోని ఆ సంస్థ కార్యాలయాలను తక్షణమే మూసేయాలని ఆ దేశ హౌసింగ్, నిర్మాణశాఖ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు.. ఆ సంస్థతో ఉన్న కాంట్రాక్టులనూ నిలిపివేయాలని అందులో పేర్కొన్నారు. ఈ ఆదేశాల ప్రకారం ఆ సంస్థ ఇజ్రాయెల్‌లో లీజుకు తీసుకొన్న, ఉపయోగిస్తున్న భూభాగాలను ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఈ సంస్థ పాలస్తీనా శరణార్థులకు ఆహారం, నీరు వంటివి సరఫరా చేస్తుంది. యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏకు చెందిన మొత్తం 13,000 మంది ఉద్యోగుల్లో 12 మంది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై జరిగిన దాడిలో పాల్గొన్నట్లు ఆధారాలు దొరికాయి. ఓ మహిళ కిడ్నాప్‌లోనూ వీరి హస్తం ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఏజెన్సీ వారిని విధుల నుంచి తొలగించింది. కానీ, దాదాపు డజనుకుపైగా దేశాలు ఈ ఘటనతో అప్రమత్తమై ఆ సంస్థకు 450 మిలియన్ డాలర్ల నిధులను నిలిపివేశాయి. దాని 2024 బడ్జెట్‌లో ఈ మొత్తం సగానికి సమానం. అన్నిటి కంటే ముఖ్యంగా యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ ప్రధాన కార్యాలయం కిందే భారీ సొరంగాన్ని ఐడీఎఫ్ దళాలు ఇటీవలే గుర్తించాయి. దీనిలో హమాస్ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ ఉన్నట్లు తేలింది. వీటికి సంబంధించిన సర్వర్లు కూడా ఇక్కడే ఉన్నాయి. భారీగా మందుగుండు, ఆయుధాలను గుర్తించారు. ఈ ఏజెన్సీకి థామస్ వైట్ డైరెక్టర్‌గా వ్యహరిస్తున్నారు. ఈ భవన కాంపౌండ్ నుంచి నిత్యం భారీ ఎత్తున ట్రక్కుల్లో మట్టిని బయటకు తరలిస్తున్నా.. తనకు ఈ సొరంగం గురించి తెలియదనడంపై ఇజ్రాయెల్ ఆగ్రహంగా ఉంది. ఈ నేపథ్యంలో చర్యలు మొదలుపెట్టింది.

## అబుదాబిని ముంచెత్తిన భారీ వర్షాలు

అబుదాబి,ప్రధాని మోడీ రెండ్రోజుల పర్యటన నిమిత్తం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కి వెళ్లారు. ప్రస్తుతం ఆయన అబుదాబిలో పర్యటిస్తున్నారు. కానీ అక్కడ పెద్ద ఎత్తున భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలతో పాటు వడగండ్లు కూడా పడడంతో రోడ్లన్నీ మంచుగడ్డలతో నిండిపోయాయి. దీంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఉద్యోగులు తమ ఆరోగ్యం మరియు భద్రతను చూసుకోవాలని కోరింది. భారీ వర్షాల కారణంగా కారు నీళ్లలో కొట్టుకుపోయాయి. ఇక పలు దుకాణాలు నీటిలో మునిగిపోయాయి. దీనికి సంబంధించిన వీడియోలో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇదిలా ఉంటే బుధవారం అబుదాబిలో తొలి హిందూ దేవాలయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించనున్నారు. అనంతరం జాయెద్ స్పోర్ట్స్ సిటీ స్టేడియంలో జరిగే 'అహ్లన్ మోడీ' కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మోడీ ప్రసంగించనున్నారు. మరోవైపు అబుదాబిలో ప్రతికూల వాతావరణం నెలకొంది. దీంతో అహ్లన్ మోడీ ఈవెంట్‌పై ప్రభావం చూపించే అవకాశం ఉన్నట్లు నిర్వాహకులులు భావిస్తున్నారు. దీంతో ఈ కార్యక్రమానికి జనాలు హాజరయ్యే విషయంలో సందిగ్ధం నెలకొంది. భారీగా జనాలు తగ్గవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఇక పర్యటనలో భాగంగా మోడీ.. అధ్యక్షుడు మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ మరియు యూఏఈ వైస్ ప్రెసిడెంట్, ప్రధాన మంత్రి, రక్షణ మంత్రి షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్‌లతో ద్వైపాక్షిక సమావేశాలు జరగనున్నాయి.

## మహారాష్ట్ర కాంగ్రెస్‌లో సంక్షోభం

మహారాష్ట్ర,మిలింద్ దేవరా, బాబా సిద్ధిక్‌ల ఫిరాయింపుల తర్వాత సీనియర్ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ నిష్క్రమణతో కాంగ్రెస్‌కు అతిపెద్ద దెబ్బ తగిలిందని చెప్పొచ్చు. సోమవారం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన చవాన్ ఫిబ్రవరి 15న బీజేపీలో చేరే అవకాశం ఉంది. కాగా ఆయన రాజీనామా తర్వాత పార్టీ నుంచి మరి కొందరు ఎమ్మెల్యేలు పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు సమాచారం. ఆదర్శ్ కుంభకోణంలో విచారణలో ఉన్న చవాన్ మాస్ లీడర్. చాలా మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కూడా తనకుంది. పార్టీలో ఆయనకు చాలా మంది విధేయులు ఉన్నారని, రానున్న రోజుల్లో వారు తమ నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. చవాన్ రాజీనామా చేసిన వెంటనే శాసనమండలి మాజీ సభ్యుడు అమర్‌నాథ్ రాజుర్కర్ కాంగ్రెస్‌కు రాజీనామా చేయగా, మరో 18 మంది ఎమ్మెల్యేల రాజీనామా చేస్తారని జోరుగా ప్రచారం సాగుతోంది. వీరిలో జితేష్ అంతపుర్కర్, మోహన్ హంబర్డే, నాందేడ్ నుంచి మాధవరావు పవార్, లాతూర్ నుంచి అమిత్ దేశ్‌ముఖ్, ధీరజ్ దేశ్‌ముఖ్, విజయ్ వాడెట్టివార్ ఉన్నారు. ఎన్‌సీపీలో చేరుతున్నట్లు పుకార్లు వినిపిస్తున్న వారిలో బాబా సిద్ధిక్ కుమారుడు జీషన్ సిద్ధిక్, అస్లాం షేక్ కూడా ఉన్నారు. వాడెట్టివార్, షేక్ అమీన్ పటేల్ సోషల్ మీడియాలో ఈ వార్తలను ఖండించారు. చవాన్ షాక్ తర్వాత, రాష్ట్ర కాంగ్రెస్ యూనిట్ చర్యకు దిగింది. బుధవారం తన ఎమ్మెల్యేలందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసింది. బాలాసాహెబ్ థోరట్, పృథ్వీరాజ్ చవాన్ తదితర సీనియర్ నాయకులు శాసనసభ్యులందరినీ సంప్రదించి తాము పార్టీతోనే ఉన్నామని అందరూ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. వారిలో ఒక్కరు కూడా ఎక్కడికీ వెళ్లడం లేదని మాజీ ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చవాన్ అన్నారు. బీజేపీ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తోందని అన్నారు. పలుస్–కడేగావ్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే విశ్వజీత్ కదమ్ తన గురించి అవాస్తవాలు బయటపెడుతున్నారని పేర్కొన్నారు. "నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయలేదని, ఇంకా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నానని స్పష్టం చేస్తున్నాను. నా నియోజకవర్గ ప్రజలతో చర్చించకుండా నేను ఎలాంటి నిర్ణయం తీసుకోను" అని కదమ్ సోమవారం వీడియో సందేశంలో తెలిపారు. చవాన్‌కు సన్నిహితుడిగా భావించే రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విజయ్ వాడెట్టివార్ కూడా పార్టీ నుండి వైదొలగడం లేదని ఖండించారు. అశోక్ చవాన్ నిర్ణయం దురదృష్టకరం, దిగ్భ్రాంతికరం అని ఆయన అన్నారు. ఇతర పార్టీలను బీజేపీ విచ్ఛిన్నం చేయడంతో ప్రజలు విసిగిపోయారు. వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారు.

## రైతన్నలను ఇబ్బంది పెట్టాలని చూస్తే

న్యూఢిల్లీ,తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఢిల్లీ బయలుదేరిన రైతులకు సమస్యలు సృష్టిస్తే.. చూస్తూ ఉండిపోమని భారతీయ కిసాన్ యూనియన్‌చీఫ్ రాకేశ్ టికాయత్ హెచ్చరించారు. 'దేశంలో అనేక రైతు సంఘాలు ఉన్నాయి. ఒక్కో సంఘానిది ఒక్కో సమస్య. ఆ సమస్యల పరిష్కారం నిమిత్తం ఢిల్లీ బయలుదేరిన రైతులకు ఇబ్బందులు సృష్టించొద్దు. మేం వారికి దూరంగా లేము. అవసరమైతే వారికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం' అని టికాయత్ మీడియాతో మాట్లాడారు. గతంలో కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన మూడు సాగు చట్టాలను వ్యతిరేకిస్తూ 2020–21లో అన్నదాతలు చేపట్టిన నిరసనలో రాకేశ్ కీలకపాత్ర పోషించారు. పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం రూపకల్పన, 2020 ఆందోళనల్లో పెట్టిన కేసుల కొట్టివేత వంటి డిమాండ్లతో తాజాగా 'ఢిల్లీ చలో' పేరిట భారీ మార్చ్ తలపెట్టిన రైతులకు తన మద్దతు ఉంటుందని చెప్పారు. అయితే పంజాబ్, హరియాణాల మధ్య ఉన్న శంభు సరిహద్దు( వద్ద నిరసనకారుల్ని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. ఆ ఉద్రిక్తతల నేపథ్యంలోనే టికాయత్ వార్నింగ్ వచ్చింది.

# జోష్ కోసం రేవంత్ ఫోర్స్! షర్మిల కోసం ప్రచారానికి రెడీ



విజయవాడ : ఆంధ్రుల ఆగ్రహంతో.. అంపశయ్యపైకుయ్యో మొర్రో దశలోని కాంగ్రెస్ పార్టీకి వెంటిలేటర్ అవసరమైంది. వైఎస్సార్ తనయ షర్మిల ప్రయత్నంలో కోమా నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న స్థితిలో కాంగ్రెస్ పార్టీకి ఆక్సిజన్ అత్యవసరం. ఇప్పుడు ప్రాణదాత తెలంగాణ కాంగ్రెస్సే. తెలంగాణాలో పదేళ్ల వనవాసం తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మంచి ఊపులో ఉంది. డైనమిక్ లీడర్‌గా రేవంత్ రెడ్డి సీఎంగా చెలరేగిపోతున్నారు. ఆయన రెండు నెలల పాలనతో ప్రజల్లో మంచి మార్కులు కొట్టేశారు. అన్నింటికంటే ఎక్కువగా బీఆర్ఎస్‌ని కట్టడి చేసిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఆశలన్నీ తెలంగాణ వైపు మళ్లాయి. ఆ పార్టీకి ఈసారి దక్షిణాది రాష్ట్రాలే అతిపెద్ద అండ కాబోతున్నాయి. కేరళ, కర్నాటక , తెలంగాణ నుంచి అధిక సంఖ్యలో ఎంపీ సీట్లు సొంతం చేసుకోవాలని కాంగ్రెస్ ఆశిస్తోంది.

ఏపీ ప్రచార బాధ్యతలు రేవంత్‌రెడ్డికి..

తమిళనాడులో డీఎంకేతో పొత్తు ఉంది. ఇక తెలంగాణాలో కాంగ్రెస్ పవర్‌లో ఉండడంతో ఏపీలో కూడా ప్రభావంతో పరుగులు పెట్టాలని కాంగ్రెస్ ఆశ పడుతోంది. ఇంకో వైపు వైఎస్సార్ తనయ షర్మిల ఏపీ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. వైఎస్సార్ ప్రభావం ఎంతో కొంత మలుపు తీసుకువస్తుందని మరొక ఆశ. ఇపుడు ఏపీకి కావాల్సిన ఇంధనం, ధనం అన్నీ తెలంగాణ నుంచే రావాలి. ఇమేజీ లీడర్ రేవంత్ రెడ్డి ఉన్నారు. తెలంగాణలోనూ లోక్ సభ ఎన్నికలు జరుగుతాయి. ఏపీలో లోక్ సభతో పాటు శాసనసభకు ఎన్నికలు జరుగుతున్నాయి. దాంతో ఏపీ విషయంలో కాంగ్రెస్ పెద్దలు రేవంత్ మీద కీలక బాధ్యతలు పెడతారని ప్రచారం జరుగుతోంది.

సీఎం రేవంత్ రెడ్డితో షర్మిల భేటీ

ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా జనవరి 21న బాధ్యతలు స్వీకరించిన షర్మిల రెండు దఫాలుగా ఏపీలోని అనేక జిల్లాల్లో కలియతిరిగారు. తాజాగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలవడం కీలక పరిణామంగా మారింది. ఇటీవల తన కుమారుడి నిశ్చితార్థం ఇన్విటేషన్ ని రేవంత్ రెడ్డిని కలసి ఇచ్చిన షర్మిల.. మరో విడత కలవడంపై ఆసక్తికరంగా మారింది. ఈ సందర్భంగా ఇద్దరు నేతలూ రెండు రాష్ట్రాల రాజకీయాల గురించి చర్చించినట్టు తెలుస్తోంది. హై కమాండ్ ఆదేశాలతో షర్మిల కలసి ఉండవచ్చనే భావన ఉంది. .

ఏపీలో రేవంతన్న గళం ..

ఏపీలో రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తే ఎవరికి మేలు ఎవరికి చేటు అన్నది కూడా మరో చర్చ సాగుతోంది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నా.. ఆయన ఎక్కువగా టీడీపీ అధినేత చంద్రబాబుకు సన్నిహితుడు. ఏపీలో టీడీపీ ప్రత్యర్థిగా ఉన్న వేళ రేవంత్ రెడ్డి ఆ పార్టీని గట్టిగా విమర్శిస్తారా? అన్నది కూడా ఒక చర్చ. ఏది ఏమైనా షర్మిల మాదిరిగానే నూటికి తొంబై శాతం పైగా వైసీపీని విమర్శిస్తూ ఒక పది శాతం టీడీపీని విమర్శించేలా రేవంత్ రెడ్డి వ్యవహారం ఉండవచ్చుఅనే భావన కూడా ఉంది. రేవంత్ రెడ్డి ఏపీలో ప్రచారం చేస్తే కాంగ్రెస్ గ్రాఫ్ ఎంతో కొంత పెరిగే అవకాశం ఉంది.


# ఆ జిల్లాపై కాంగ్రెస్ పార్టీ స్పెషల్ ఫోకస్.. గెలుపు కోసం కొత్త వ్యూహం ఇదే..



హైదరాబాద్,ఎంపీ ఎన్నికలు దగ్గర పడుతున్నవేళ ఆ జిల్లాపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది కాంగ్రెస్ పార్టీ. పార్టీ కొంత వీక్?గా ఉందో ఆ నియోజకవర్గలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మొత్తం 10 నియోజకవర్గలకుగాను 7 నియోజకవర్గల్లో బీఆర్ఎస్ గెలించింది.ఎంపీ ఎన్నికలు దగ్గర పడుతున్నవేళ ఆ జిల్లాపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది కాంగ్రెస్ పార్టీ. పార్టీ కొంత వీక్?గా ఉందో ఆ నియోజకవర్గలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మొత్తం 10 నియోజకవర్గలకుగాను 7 నియోజకవర్గల్లో బీఆర్ఎస్ గెలించింది. అయితే వచ్చే ఎంపీ ఎన్నికల్లో ఎలాగైనా ఈ జిల్లాలో తమ సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుండే పావులు కదుపుతోంది. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ సెగ్మెంట్లపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. మెదక్ పార్లమెంట్? స్థానాన్ని కైవసం చేసుకోవాలంటే ఈ మూడు సెగ్మెంట్లలో అధిక ఓట్లు సాధించేందుకు పావులు కదుపుతోంది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మూడు సెగ్మెంట్లలో కాంగ్రెస్ అభ్యర్థులకు మొత్తం 80 వేల ఓట్లు మాత్రమే రావడం వల్ల రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రభావం చూపుతుందనే విషయాన్ని ముందుగానే గుర్తించారు కాంగ్రెస్ పార్టీ నేతలు.ఇక మెదక్ పార్లమెంట్? పరిధిలో మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్? చెరు, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ స్థానాలున్నాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ మినహా ఆరు స్థానాల్ని బీఆర్ఎస్ గెలుచుకుంది. మెదక్, సంగారెడ్డి, నర్సాపూర్, పటాన్?చెరు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు గణనీయంగా ఓట్లు పడ్డా మిగిలిన మూడు చోట్ల నామమాత్రంగానే ఓట్లు లభించాయి. ఈ నేపథ్యంలో సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక ఓట్లు వచ్చేలా ప్లాన్? వేస్తున్నారు. ఈ మూడు సెగ్మంట్లలో కాంగ్రెస్?కు ఓటు బ్యాంకు ఉన్నా సరైన నాయకత్వం లేకపోవడమే ఓటింగ్ శాతం పడిపోవడానికి కారణంగా గుర్తించారట సీనియర్ నేతలు. అందుకే 2009 పార్లమెంటు ఎన్నికల్లో ఆరు సెగ్మెంట్?లో కాంగ్రెస్ అభ్యర్థి 40 వేల మెజార్టీ సాధించినా సిద్దిపేటలో వచ్చిన ఓట్లతో ఫలితం తారుమారై ఎంపీగా విజయశాంతి గెలవడాన్ని గుర్తు చేసుకున్నారు. ఈసారి ఆ పరిస్థితి పురావృతం కాకుండా చూడాలని భావిస్తున్నారట హస్తం నేతలు.రాబోయే లోక్ సభ ఎన్నికల్లో సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ అసెంబ్లీ సెగ్మెంట్? పరిధిలో పార్లమెంటు ఎన్నికల్లో దాదాపు రెండు లక్షలపై చిలుకు ఓట్లు పొందాలనే లక్ష్యంతో కాంగ్రెస్ నేతలు ముందుకు సాగుతున్నారు. గత ఏడాది నవంబర్?లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు స్థానాలను కలుపుకుని కాంగ్రెస్ అభ్యర్థులకు 80,905 ఓట్లు పోలైతే బీఆర్ఎస్ అభ్యర్థులకు 3,14,755 ఓట్లు పోలయ్యాయి. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు పోలైన ఓట్లతో పాటు అదనంగా మరో రెండు లక్షల ఓట్లు సాధించాలనే లక్ష్యంగా కాంగ్రెస్ నేతలు వ్యూహాలు రూపొందిస్తున్నారు.

# సభలో తొలిసారి కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు బలం చూపారా?

హైదరాబాద్,ముఖ్యమంత్రి ఎవరైనా కావొచ్చు.. ఆయన అసెంబ్లీలో ఉన్నప్పుడు ఏదైనా విషయం మీద మాట్లాడాలని డిసైడ్ అయినప్పుడు సభలో ఆయన కోరినంత సమయాన్ని ఇవ్వటం ఆనవాయితీగా వస్తున్నదే. ఇక.. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వారు తమ రాజకీయ ప్రత్యర్థులపై విరుచుకుపడే వేళల్లో.. విపక్షాలు మౌనంగా ఉండకుండా.. సీఎంకు కౌంటర్లు వేస్తుండటం మామూలే. ఈ సందర్భంలో అధికార.. విపక్షాల మధ్య మాటల పంచాయితీ సాగుతుంటుంది. తాజాగా జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పలు అంశాలని వెతికి మరీ పట్టుకోవటం ప్రారంభమైంది. భారీ ఎత్తున కసరత్తుగా చెబుతుంటారు. ఇంతకూ విషయం ఏమంటే.. తెలంగాణలో రేవంత్ సర్కారు కొలువు తీరిన తర్వాత నుంచి ఇప్పటివరకు విపక్ష నేతపై విమర్శలు చేసే అవకాశం వచ్చినంతనే విడిచిపెట్టకుండా పంచ్ ల మీద పంచ్ లు వేసే విషయంలో సీఎం రేవంత్ అస్సలు మొహమాటానికి పోలేదు. నోటికి వచ్చినట్లుగా కాకుండా కాస్తంత గౌరవ మర్యాదలతోవ్యవహకరించటం కనిపిస్తుంటుంది. ఇలాంటివేళల్లో.. సీఎం రేవంత్ మాట్లాడుతున్నప్పుడు ఆయనకు తోడుగా కాంగ్రెస్ నేతలు కలిసి రావటం కనిపించదు. కాస్తంత గతానికి వెళితే.. దివంగత వైఎస్ బతికి ఉన్నప్పుడు అసెంబ్లీలో ఎప్పుడైనా తన ప్రత్యర్థులను టార్గెట్ చేస్తూ విరుచుకుపడితే.. వైఎస్ కు తోడుగా అప్పటి కాంగ్రెస్ మంత్రులు.. ఎమ్మెల్యేలంతా కలిసి వైఎస్ మీద ఈగ వాలకుండా జాగ్రత్తలు తీసుకునేవారు,. ఆ తర్వత వచ్చిన రోశయ్యకు ఆ కిటుకు పెద్దగా వర్కువుట్ కాలేదు కానీ.. కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఇదే ప్లాన్ ను వర్కువుట్ చేశారు.అయితే.. ఆయన తర్వాత అధికారంలోకి వచ్చిన కేసీఆర్ కు స్వతహాగా ఏదో జరిగిపోతుందన్నట్లుగా వ్యవహరించేవారు. రేవంత్ సీఎం అయ్యాక అసెంబ్లీలో అలాంటి సీన్లు పెద్దగా



కనిపించలేదు. ఏదైనా ఇష్యూలో నాటి ప్రభుత్వం చేసిన పనులను ఉతికి ఆరేసే ప్రయత్నం చేస్తున్నారు కేసీఆర్ అండ్ కో. ఇదంతా ఒక ఎత్తు అయితే.. రేవంత్ సీఎం హోదాలో సభలో మాట్లాడిన వేళలో.. ఆయనకు దన్నుగా నిలిచేవారు కాదు. అందుకు భిన్నంగా ఈ రోజు (బుధవారం) చోటు చేసుకుంది. నల్గొండ సభలో సీఎం రేవంత్ ను ఉద్దేశించి గులాబీ బాస్ కేసీఆర్ అంత పరుషంగా ఎలా మాట్లాడతారాన్న ప్రశ్న తలెత్తింది. ఇదిలా ఉంటే ఈ రోజున సభకు రాని కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటు విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న తనపై దారుణ వ్యాఖ్యలు చేయడాన్ని తప్పు పట్టారు. ఈ ఉంటే కాంగ్రెస్ పై ఫైర్ అయ్యారు గులాబీ నేతలు. ప్రతిగా.. ఇటీవల కాలంలో ఎప్పుడూ లేని రీతిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా కూడా సీఎం రేవంత్ వెనుక నిలబడి ఆయన కమాండ్ కు తగ్గట్లు రియాక్ట్ అవుతున్నారు. ఏమైనా ఇంతకాలానికి కాంగ్రెస్ నేతలకు ఇప్పుడిప్పుడే సోయిలోకి వస్తున్నట్లుగా చెప్పక తప్పదు. ఈ తీరు పెరిగే కొద్దీ గులాబీ నేతలకు కొత్తకష్టం తెరమీదకు వచ్చినట్లుగా చెప్పక తప్పదు.

# బీజేపీ తో పొత్తు కోసం ఎందుకీ పెంపర్లాట!



హైదరాబాద్,ప్రధాని మోడీ ఇప్పుడు దేశంలోనే అత్యంత శక్తివంతమైన నేత. పదేళ్ళ క్రితం ప్రధాని పదవిని అలంకరించిన నాటి నుంచి ఆయన అంతకంతకు శక్తివంతుడవుతున్నారు. ఇదే సమయంలో ఇంటా బయట ఆయనంటే గిట్టని నాయకుల మనుగడ ప్రశ్నార్థకంగామారుతోంది. ఈ జాబితాలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా ఉన్నారనేది బహిరంగ రహస్యం. ఒకప్పుడు తనను అరెస్ట్ చేస్తా అన్న చంద్రబాబును మెడీ అంత సులభంగా మరిచిపోరు. కానీ కొన్ని రాజకీయల లెక్క దృష్ట్యా 2014లో బాబుతో కలిసి మోడీ ఎన్నికలకు వెళ్లారు. నిజానికి అప్పుడే పక్కన పెట్టాలి. కానీ ఎందుకనో, ఎవరి ప్రోద్భలమో, వత్తిడో, మొత్తానికి కలిసి వెళ్లారు. దాని నుంచి చంద్రబాబు బాగానే లాభపడ్డారు. ఆంధ్రలో కమలం పార్టీకి తనకంటూ పెద్దగా బలం లేదు. కానీ దానితో పొత్తున్న ప్రధాన పార్టీ గెలుపు అవకాశాలను అది మెరుగుపరుస్తుంది. 2014లో అదే జరిగింది. కానీ మోడీ వ్యవహార శైలి ఏమిటి అనేది తరువాత అర్థమైంది బాబుకు. దాంతో చంద్రబాబు, ఆయన రాజకీయ పార్ట్నర్ పవన్ కళ్యాణ్ భాజపా మీద విరుచుకుపడి బంధాన్ని తెంచుకున్నారు. ఐతే, వారు ఊహించని విధంగా 2019లో జగన్ సిఎమ్ అయ్యారు. మోడీ వద్దనుకంటే జగన్ వచ్చాడు. దాంతో పవన్ మళ్లీ బీజేపీతో భాయి భాయి అంటూ చేయి కలిపారు. బాబు కేసు మాత్రం అప్పటి నుంచి బీజేపీ వద్ద పెండింగ్‌లో ఉంది. చంద్రబాబు ను భాజపాకు మళ్లీ దగ్గరకు చేసేందుకే పవన్ చేయని ప్రయత్నం లేదు. కానీ, గడచిన నాలుగున్నర ఏళ్లలో బీజేపీ కేంద్ర నాయకత్వం –జగన్ మధ్య కెమిస్ట్రీ బ్రహ్మాండంగా ఉంది. అందువల్ల బాబుతో కలిసే అవసరం బీజేపీకి ఏమాత్రం కనిపించలేదు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి మారింది. జగన్‌కు గడ్డుపరిస్థితులు ఎదురయ్యే అవకాం కనిపిస్తోంది. అయితే గెలిచినా ఓడినా జగన్ కేసుల భయంతో మోడీకి దూరంగా వెళ్లరు. మోడీ మళ్లీ అధికారంలోకి వస్తారు. అందువల్ల జగన్ మోడీతోనే వుంటారు. కానీ మోడీ పవర్ లోకి రావడంతో కాస్త అటు ఇటు ఏమన్నా అయితే ఆ చాన్స్ కూడా తీసుకోవడానికి బీజేపీ ఇష్టపడడం లేదు. బెంగాల్ లో మమత ను కాంగ్రెస్ తెగ్గొట్టారు. బీహార్ లో కూడా అదే జరిగింది. ఇప్పుడు ఏపీ వంతు. చంద్రబాబు ప్రస్తుత కాంగ్రెస్ కూటమిలో లేరు. కానీ ఎన్నికల తరువాత ఏం జరుగుతుందో తెలియదు. అందుకే ముందే దగ్గరకు తీసే ఆలోచనలో బీజేపీ నాయకత్వం ఉన్నట్టు కనిపిస్తోంది. మొత్తం మీద ఇన్నాళ్లూ మోడీని వ్యతిరేకిస్తున్న తెలుగుదేశం కేడర్ ఇప్పుడు దానికి మద్దతుగా నిలవక తప్పదు. స్టీల్ ప్లాంట్ అమ్మేస్తున్నారని, రాజధాని రైల్వే లైన్ కు వెయ్యి రూపాయలు ఇచ్చారని మండిపడిన నోటితోనే ఇప్పుడు ప్రజలను బీజేపీ కోసం ఓటు అడగక తప్పని పరిస్థితి ఏర్పడింది. అయితే ఈ కలయిక ఇప్పుడు బాబుకు ఏ మేరకు మేలు చేస్తుంది అనేది ప్రశ్నార్థకమే!

# ఎవరీ గోవింద్ భాయ్ డోలాకియా..



న్యూఢిల్లీ,ఈ బీజేపీ రాజ్యసభ అభ్యర్థి ఇస్పెషల్ కీలక పదవులకు సంబంధించి రాజకీయ పార్టీల ఎంపికలు ఎలా ఉంటాయన్న విషయం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. రాజకీయ ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ.. పార్టీకి.. ప్రభుత్వానికి మేలు జరిగేలా నిర్ణయాలు ఉంటాయి. అందుకు భిన్నంగా బీజేపీ ఎంపిక చేసిన రాజ్యసభ అభ్యర్థి ఒకరి ఉదంతం ఆసక్తికరంగా మారింది. రోటీన్ రాజకీయ ఎంపికలకు భిన్నంగా ఈ రాజ్యసభ అభ్యర్థి కనిపిస్తారు. బీజేపీ అధినాయకత్వం ఒకరిని రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేస్తే.. ఆ వెంటనే ఎగిరి గంతేస్తారు. పార్టీకి థ్యాంక్స్ చెబుతారు.బీజేపీకి షాకిచ్చిన నటి సరికొత్త ప్రయాణం ఇటు నుంచే..! కానీ.. గోవింద్ భాయ్ డోలాకియా మాత్రం.. “వ్యవసాయ కుటుంబంలో పుట్టిన నా ప్రయాణం వ్యాపారవేత్తగా సాగటం ఆనందం. కొన్ని గంటల ముందు నేను రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైనట్లు తెలిసింది. నా పేరును ఫైనల్ చేసే ముందు బీజేపీ అధిష్ఠానం ఆలోచించి ఉండాల్సింది” అంటూ అరుదైన వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. ఇంతకీ గోవింద్ భాయ్ డోలాకియా ఎవరు? పెద్దల సభకు ఎంపిక చేయటమే వరంగా భావించే ఈ రోజుల్లో అందుకు భిన్నంగా ఆయన మాటల మర్మం ఏమిటి? అసలు ఆయన బ్యాక్ గ్రౌండ్ ఏమిటి? అన్న విషయాల్లోకి వెళితే.. ఆసక్తికర అంశాలు వెలుగు చూస్తాయి. గుజరాత్ లోని సూరత్ నగరం గురించి విన్నంతనే వజ్రాల ఆభరణాల వ్యాపారులు పెద్ద ఎత్తున గుర్తుకు వస్తారు. అలాంటి వ్యాపారుల్లో ఒకరు గోవింద్ భాయ్ డోలాకియా. సూరత్ లోని శ్రీరామక్రిష్ణ ఎక్స్ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఆయన వ్యవస్థాపకుడు.. ఛైర్మన్. వజ్రాల తయారీ కంపెనీ ఆయన 1970లలో ఉన్నాయి. ఆయన కంపెనీలో దాదాపు ఐదు వేల మంది వరకు పని చేస్తారు. ఆయన నిర్వహించే సంస్థ ఆదాయం ప్రస్తుతానికి1.8 బిలియన్ డాలర్లుగా చెబుతారు. వ్యాపారవేత్తగానే కాదు ఆయనకు మరిన్ని వ్యాపకాలు ఉన్నాయి. మంచి వక్తగా.. సామాజిక సేవకుడిగా ఆయనకు పేరుంది. దేశంలో పేరు వోసిన ఎన్నో విద్యా సంస్థల్లోనూ.. విశ్వవిద్యాలయాల్లోనూ ఆయన ప్రసంగాలు చేశారు. 2011లో అయోధ్యలోని రామాలయ నిర్మాణం కోసం రూ.11కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించారు. 2014లో ఎస్ఆర్కే నాలెడ్జ్ ఫౌండేషన్ ను కలిగి ఉంది. వజ్రాల వ్యాపారంలోకి దిగిన సందర్భంలో ఒక్క ఉద్యోగితో ఆయన ప్రయాణం మొదలైంది. అంచలంచెలుగా ఎదిగిన ఆయన.. ఇప్పుడు పేరు మోసిన వజ్రాల వ్యాపారిగా ఆయన సుపరిచితుడు. తన కంపెనీలో పని చేసే ఉద్యోగులకు దీపావళి సందర్భంగా ఖరీదైన బహుమతులను అందిస్తూ వార్తల్లోకి వస్తుంటారు. ఉద్యోగులకు ఆయనంటే మహా గౌరవం. గతంలో తన కంపెనీలో పని చేసే 300 మంది ఉద్యోగులు.. వారి కుటుంబాలకు సుమారు రూ.90 లక్షల ఖర్చుతో ఒక ప్రత్యేక ఏసీ రైలును బుక్ చేసి పది రోజుల పాటు ఉత్తరాఖండ్ యాత్రకు పంపి వార్తల్లోకి ఎక్కారు. అలాంటి అరుదైన వ్యక్తిత్వం ఉన్న గోవింద్ భాయ్ డోలాకియాను ఈసారి బీజేపీ అధినాయకత్వం రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఈ తరహా రాజకీయేతర ఎంపిక సమకాలీన రాజకీయాల్లో కాస్తంత భిన్నంగా ఉంటుందని చెప్పక తప్పదు.

## 43 మంది భారతీయుల్ని బహిష్కరించిన మాల్దీవ్స్

న్యూఢిల్లీ, : మాల్దీవుల్లో కొత్త అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు వచ్చిన తర్వాత నుంచి భారత్ వ్యతిరేఖ, చైనా అనుకూల ధోరణిని అవలంభిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి మంత్రులు భారత ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. మాల్దీవ్స్‌కి పర్యాటకంగా ఎక్కువ వెళ్లే భారతీయులు వారి టూర్లను క్యాన్సిల్ చేసుకున్నారు. “బాయ్‌కాట్ మాల్దీవులు” హ్యాష్‌ట్యాగ్‌ని ట్రెండ్ చేశారు. ఈ వివాదంతో మాల్దీవ్స్ పర్యాటక ఇండస్ట్రీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది.ఇదిలా ఉంటే, మరోసారి మాల్దీవులు భారత వ్యతిరేక వైఖరిని కనబరిచింది. అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే పేరుతో 43 మంది భారతీయులతో సహా 12 వేర్వేరు దేశాలకు చెందిన 186 మంది విదేశీయులను బహిష్కరించింది. అయితే, చైనాకు చెందిన ఒక్కరు కూడా ఈ జాబితాలో లేరు. బహిష్కరణకు గురైన వారిలో బంగ్లాదేశ్ నుంచి 83 మంది ఉండగా.. భారత్ నుంచి 43 మంది, శ్రీలంక నుంచి 25 మంది, నేపాల్ నుంచి 8 మంది ఉన్నారు.

# బుల్డోజర్ సంస్కృతిని తీవ్రంగా తప్పు పట్టిన ఆమ్నెస్టీ

న్యూఢిల్లీ,కేంద్రంలో మోడీ సర్కార్ వచ్చాక బిజెపి పాలిత రాష్టాల్లో( ముస్లిం మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని వారి నివాసాల, దుకాణాల, ప్రార్థనా మందిరాల కూల్చివేతలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఇంతకాలం ప్రతిపక్షాలు ఆందోళన చెందాయి. కాగా బిజెపి పాలిత రాష్టాల్లో( మత ప్రాతిపదికన బుల్డోజర్, జెసిబిలతో నిర్మాణాల కూల్చివేతపై ఇంటర్నేషనల్ సంస్థ ఆమ్నెస్టీ సాక్ష్యాధారాలతో దేశం ముందు పెట్టింది. కూల్చివేతలపై ఆమ్నెస్టీ తయారు చేసిన రెండు నివేదికల్లోనూ బిజెపి ప్రభుత్వాల ఆటవిక న్యాయాన్ని తీవ్రంగా ప్రశ్నించింది.‘బుల్డోజర్ రాజ్’ను తీవ్రంగా తప్పుబట్టింది. బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది. ఆమ్నెస్టీ ఉత్తినే ఎక్కడో కూర్చొని నివేదికలు తయారు చేయలేదు. సంఘటనా ప్రదేశాలను సందర్శించింది. ప్రభుత్వ బుల్డోజర్ల కింద ఆస్తులను కోల్పోయిన వందలాది బాధితుల, న్యాయ నిపుణుల, మత పెద్దల, పాత్రికేయుల నుంచి సమాచారం సేకరించింది. వీడియోలను, ఫొటోలను పరిశీలించింది. దేశం వెలిగిపోతోందని, విశ్వగురు అని ప్రచారం చేసుకుంటున్న బిజెపి, మోడీ ఆమ్నెస్టీ చేసిన నిర్ధారణలపై ఏం సమాధానం చెబుతారు?పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)పై దేశ వ్యాప్తంగా నిరసనలు ఎగసిపడ్డాయి. ఆ సమయంలో రాజధాని ఢిల్లీలో ఆందోళనలు మిన్నంటాయి. వాటిలో పాల్గొన్న ముస్లింలు, మద్దతుదారుల ఆస్తులను బుల్డోజర్లు, జెసిబిలు, ఇతర యంత్రాలతో కూలగొట్టిన హృదయవిదారక దృశ్యాలు నేటికీ ప్రజలు మర్చిపోలేదు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగికి ‘బుల్డోజర్ బాబా’ పేరు సార్థకమైందంటే ఆ రాష్ట్రంలో విద్వేష విధ్వంస పర్వం ఎంత భయానకమో అర్థం చేసుకోవచ్చు. ఏదైనా కేసులో నేరం ఆరోపించబడిన వారి ఆస్తులను నేలమట్టం చేసి రోడ్డున పడేయడం నిత్యకృత్యమైంది. బిజెపి ఏలుబడిలోని అసోం, గుజరాత్, మధ్యప్రదేశ్‌లు యు.పి ని అనుసరిస్తున్నాయి. ప్రభుత్వాలే చట్టాలను తుంగలో తొక్కుతున్నాయి. బాధితులకు కనీసం నోటీసులివ్వట్లేదు. కూల్చివేతల వేళ కనీసం వస్తువులను సైతం తీసుకెళ్లనీకుండా అధికారులు బలప్రయోగంతో అడ్డుకుంటున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులను రోడ్డున పడేస్తున్నారు. రాజ్యం దాడిలో వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయి. అవమానాలకు గురవుతున్నాయి. ఈ అమానుషాలకు ప్రభుత్వంలోని ముఖ్యుల ప్రోద్భలం ఉందని ఆమ్నెస్టీ తన విచారణలో కుండబద్దలు కొట్టింది. అందుకు తగ్గట్టుగానే బిజెపి నాయకులు తమ చర్యలను ‘బుల్డోజర్ న్యాయం’ అని సమర్థించుకుంటున్నారు.ఉత్తరాఖండ్‌లో వాల్వానీ నగరంలో ప్రస్తుతం చెలరేగిన



అల్లర్లకు అక్కడి బిజెపి సర్కారే కారణం. బల్‌భూల్‌పురాలో ప్రభుత్వ స్థలంలో కట్టారనే సాకుతో మసీదు, మదర్సాలను అధికారులు నేలమట్టం చేశారు. బాధితులు హైకోర్టును ఆశ్రయించగా, విచారణను 14కు వాయిదా వేసింది. స్టే ఇవ్వలేదన్న తప్పుడు వాదనలతో సర్కారు మసీదు, మదర్సాలపై జెసిబిలు పోనిచ్చి కూల్చిపడేసింది. అందుకు నిరసనగా లేచిన ఘర్షణలలో ఐదుగురు చనిపోయారు. నగరంలో కర్ఫ్యూ విధించారు. బుల్డోజర్లతో ఇళ్లను కూల్చడం అధికారులకు ఫ్యాషనై పోయిందన్న మధ్యప్రదేశ్ హైకోర్టు వ్యాఖ్యలు అక్కడి బిజెపి ప్రభుత్వ విధ్వంసానికి ఉదాహరణ. మొన్నటికిమొన్న అయోధ్యలో విగ్రహ ప్రతిష్ట తర్వాత ముంబయిలోని మహ్మద్ అలీ రోడ్డులో అల్లర్లు లేచాయి. అక్కడి 40 నిర్మాణాలను మహారాష్ట్ర సర్కారు కూల్చేసింది. రాజ్యాంగ మూల స్తంభాలలో లౌకికత్వం ప్రధానమైనది. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రభుత్వాలే రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడటం ఆందోళనకరం. అంతర్జాతీయ మానవహక్కుల చట్టం, అంతర్జాతీయ ఒప్పందం (ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులు) బలవంతపు, ఏకపక్ష, కక్షపూరిత, విద్వేష కూల్చివేతలకు వ్యతిరేకం. ఆ చట్టాలనూ బిజెపి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి. ఆమ్నెస్టీ రిపోర్టుతో అయినా బీజేపీ తీరులో కాస్తయినా మార్పు వస్తుందో లేదో చూడాలి!!

## మేడారం భక్తులకు ఇంటికే ప్రసాదం!

హైదరాబాద్,మేడారం జాతర ప్రసాదాన్ని ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే ఇంటికి పంపుతామని ఆర్టీసీ తెలిపింది. ఈ మేరకు దేవాదాయశాఖతో సంస్థ లాజిస్టిక్స్ విభాగం ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో ఆర్టీసీకి చెందిన అన్ని కార్గో (లాజిస్టిక్స్) కౌంటర్లలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని, బస్‌డిపోల పరిధిలో విధులు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com